ఆంధ్రజ్యోతి
మా అక్షరం మీ ఆయుధం

# 'బెలారస్ దేశంలో వైద్య విద్యావకాశాలు మెరుగు'

**కాకినాడ సిటీ:** యూరప్ ఖండంలోని బెలారస్ దేశంలో వైద్య విద్యావకాశాలు మెరుగుగా ఉంటాయని గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ మరియానా పయత్రాంకా అన్నారు. ఈ యూనివర్శిటీలో వైద్య విద్య అవకాశాలు వివరించేందుకు మంగళవారం మెడికో అబ్రాడ్ హైదరాబాద్‌ప్రతినిధి వి.రాజారామ్, కాకినాడకు చెందిన షానూస్‌మెడికో అబ్రాడ్ ప్రతినిధి ఎంఎ సయిద్‌లతో కలిసి కాకినాడలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి మాట్లాడారు. బెలారస్ దేశంలో వైద్యవిద్యను అభ్యసించేందుకు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో వైద్య విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఇప్పటికే చాలా మంది విద్యార్థులు వైద్యవిద్యను పూర్తి చేశారన్నారు. డాక్టర్‌కావాలనే లక్ష్యంతో విద్యార్థులు ఆసక్తి చూపుతున్నప్పటికీ దేశంలో సీట్లు, డొనేషన్ల భారం కారణంగా వైద్యులు కాలేకపోతున్నారన్నారు. ఇటువంటి వారి కోసం తక్కువ ఖర్చుతో బెలారస్ దేశంలో అన్ని సౌకర్యాలతో కూడిన వైద్యవిద్యను అందించేందుకు గోమెల్ యూనివర్శిటీ సౌకర్యవంతమైనదన్నారు. విద్యాప్రమాణాలు పరంగా నాణ్యత ఎక్కువ అని పేర్కొన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణలో ఈ యూనివర్శిటీ విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తుందని తెలిపారు.

20-July-2016, Wednesday
Event Of Medico Abroad, Hyd, India